# "లోకల్ బోర్డ్స్"

శ్రీ ఎఱుకలపూడి గోపాల కృష్ణారావు.

అబ్బబ్బా! తలబొప్పులు గట్టిపోయిందీ వెధవ లోకల్‌బోర్డ్ పాలిటిక్స్‌తో- ఆ దయామయుడి ధర్మమా అంటూ "తాలూకా బోర్డ్స్" తట్ట తగలేశాయ్! సగంపీడ సమసిపోయిందిపో!! కొంప లెన్నెన్ని కూలిపోయినీయ్! లేకపోతే—చేత్రాలుచేయడం 'భగీరధ ప్రయత్నంగా'-చేబట్టిన కలంపాళీ విరగ్గొట్టే, మహనీయులకు సహితం 'ప్రెసిడెంట్' పదవులా? పొట్టగోసి వెయ్యి కంచు కాగడాల్ బెట్టివెదకినా అక్షరం ముక్కైన జిక్కని, నిరక్షర కుక్షింభరులు, అధ్యక్షపీఠాదిష్ఠితు లౌతుంటే??- ఏమనాలె? కాల మహిమ గాదూ!-

వీరి, నిర్విక్ర విక్రమ పరాక్రమం నిర్వచించడాని కేరితరం? భలానా ప్రఖ్యాత ప్రముఖుడని పేరు పేర్కొని వ్రాయనుగాని, ఓ ఘనుణ్ణిగురించి కాస్త వ్రాస్తాను-వ్రాయనా?

ఆత డనన్య సామాన్య సామర్ధ్య ధౌరంధర్యుడు—అదర్సెన్స్‌లో నండోయ్!! అపార్ధం జేసుకోనేరు.

'గజినీ మహమ్మద్ దండయాత్రల్నయం!'

ఒక్కో తరగతీ, లెక్కలేనన్ని పట్టీలుకొట్టూ, ఎట్లాగైతేం-చచ్చీ-చెడీ, లోయర్ సెకండరీ ననిపించుకొన్నాడు. 'కనుబొమ్మల మీద వెంట్రుకల్లా' చదువు సంధ్యల్లో-పెరుగుతరుగు ల్లేకుండా వున్నచోటే, పీఠం పెట్టుకుండేవాడు-వీడు, లోయర్ సెకండరీ కావడంమటుకు! అదే చెప్పబోయేది, ఓపుష్కరానికక్కడ పూర్తిగావించే టట్లుండకపోతేను, క్లాస్‌టీచర్ సదరు పిశాచ వ్యధనివారణార్ధం తలకాయ కొయల్ గాచి తప్పనిసరై ఒప్పుకొన్నా డొక్కందుకు.

సైకిల్ ఒకటికొట్టేసి గట్టెక్కించాడా తరగతీ-ఊరకనుకొన్నారా? లేదు, లేదు! అదీ ఓ ఎడిషనల్ కండిషనల్ క్లాజుతో-"అంతకుమించి ఆతడిక చదవకుండేటట్టు"

ఇదెందుకంటే-

పాడుపీడ! మరి, పదేపదే వేధిస్తుండదూ?

ఇట్టి దిట్టముండమోసిన ముగదలా మాలగూర్చుండక 'తగుదు'నని తానై వస్తాడన్నంటికీ-సిగ్గుంటేగా? ఇంకా నయం గాదూ! ఇంతకన్నా మిన్నగా ఉన్న ప్రబుద్ధులెందరెందర్లేరు? అంతా "కంకర్లై"తే నేనూ కంకరేనేయ్ ఎత్తుమొగమా!" అనే, గొత్తాలు-చేత్రాలు చేయడంమటుకు మెటుకు నేర్చి చెలామణీ-చేసుకొంటున్నవారు! వీళ్ళు, అధ్యక్ష పీఠాధిష్ఠితులు-ఏం, ఎల్, ఏలు, ఎం, ఎల్, సీలు-ప్రెసిడెంట్‌లూ, అధికారులు-పరిపాలకులు-పురపాలకులు!! వహ్వా!! అనగూడ దనగూడదు! అసలిందుకు నిందించ వలసిం దేరిని??

"యంబ్రహ్మలకు బ్రహ్మరథం బట్టే ప్రతిఫలం??-

'ఓటు' హక్కిలా దుర్వినియోగం గావించుక, ఓ అనామకుణ్ణి అసమర్ధుణ్ణి—స్వార్ధాభిలాషిని-చచ్చును! మూర్ఖుణ్ణి—మూర్ధాభి షిక్తుణ్ణిజేస్తే-ఇంతగాక??-

ఓహో! డబ్బు తీసుకునే టప్పుడిక ఆ అభ్యర్ధి శక్తిసామర్ధ్యాల్తో, గుణగణాల్తో పేరు ప్రతిష్ఠల్తో-కులమర్యాదల్తో-పనేముంది??-అనవసరం అవన్నీ—అంతేగదూ మర్చేపోయానిది! క్షమించరూ?

పాపం! ఈ ప్రబుద్ధుల్ని, అభ్యర్ధుల్ని-ఆక్షేపించడం అన్ని విధాలా అక్రమం, కాను! ఓ! ఓటులిచ్చే నాసోదర సోదరీమణులారా!! మిమ్మనాలె!

మీకీలంచ గొండితనం తగదు! తగదు మీకీపని!! తప్పు కాదూ? దానన మీరు వారినికేలాగున తప్పొప్పులంగూర్చి ప్రశ్నింప గల్గుదురు?

విత్తమునకై మిమ్ము మీరు విక్రయించుకొనం బడుదురా??- హక్కేది?

నోరు నొక్కివైచు నొక్కుమ్మడి దాసోహమ్మందురా, వారికి??-మీ కర్మ మెందుకలా కాలిపోవడం? వెధవధనం! దానితోనే, మీమీ జన్మలు తరించునా? జీవితములు గడుచునా?-విచక్షణాదక్షులు గండు! లెండు!!-

పరీక్షించి దక్షుడగు వానినే ఎన్నుకొనం బొండు!!

మీమీ హక్కు లన్యాక్రాంత మొనర్పక, అక్రమ ప్రతిష్ఠల కాహుతింగాక, సక్రమ పద్ధతింజనుడు! అధికారాసక్తి నాస్తినంతనంతం తలుగ మీకై వెచ్చించి వైచిన వారా కర్చు తిరుగ జమపర్చుకొనకుందురా? ఎందైన గద్దాయిది? ప్రతీకారగవేషణ నిస్తంత్రులై యుండకుందురా??-తప్పేమున్నది?

శ్రీనిడి, యేతన్మూలమున జయశ్రీరమా సమాశ్లిష్ట సన్మాన భుజులైనవారు బుజా మార్గమున బ్రవర్తింపవలసిన యగత్యం బేమున్నది??-

ఇట్టి, అనిర్వచనీయా ప్రతిష్ఠా నికృష్ఠిత కౌన్సిలుకీ ఓటు హక్కా! స్వాతంత్ర్యమింతునక? అప్రమత్తులుగండు! రండు!!

వెధవ లోకల్ బోర్డుసనే మలినమాంసం ముక్కలకునై కూడని విధాన దుర్నడతనడిచే-చెవటి చేతజ్ఞేసే-ప్రెసిడెంట్స్ అనే పాడు కుక్కలకొట్లాటలక మీరేల కారణ భూతులగుట! కాబోకుడు కాబోకుడు!

సన్మార్గవర్తనుల-సామర్థ్యంగలారల-త్యాగమూర్తుల-దానశీలు రనే యెన్నుకొన యత్నింపుడు! అంతేగాని,

వేలువిడచిన తోడుకోడలి కొడుకుకొడుకునకో ప్రత్యర్థిగా నిలచిన అభ్యర్థిని—సమర్థుని—సమర్థింపకుండుట సమ్మతముగాదు!! కాదూ?

దద్దమ్మలను బెద్ద జేసి, "కనకపు సింహాసనమున...... కూర్చుండపెట్టి, పట్టముగట్టిన-లాభించెడిది??-......అట్లైన, వారా వెనుకటి గుణ మేలమానుదురు??-

చిన్ని తరగతులోనే-నేర్చిన నీతిగాదా యిది??-

కానీ శిరస్సునబెట్టి అరగానీకి అమ్మజూపెనా అమ్ముడు వోని పెద్దన్నలకా అగ్రతాంబూలం??- చెఱకు తీపెలుగని వారిని, పెద్దజేసి పేర్మితో కూర్చుండబెట్టిన, ప్రాప్తించెడి కష్టనష్టము లోక పరిదృష్టింపుడు! దుష్ట చతుష్టయముల బారిబారకుడు!!

"వద్దురా ఈబోర్డ్సు, వద్దురా ఇందుద్యోగ మధిరాయియ్యధ్యక్షు లెద్దు పెంద్దుల్!

పెద్దచిన్నా చూడకెద్ది నేర్చినలేదు బుద్ధిలేదోయ్ వీర్కి-బుద్ధిలేదోయ్!

ఈ ప్రబుద్ధులేన్న-ఇలా-పెద్దజేసినవార్కి- బుద్ధిలేదోయ్! అసల్ బుద్ధిలేదోయ్!

అనేవాడు మా "పంతయ పంతులు"

"భోజుడో లేక, అయ్యాంధ్ర భోజుడో-ఉన్నట్లైతేనా, అక్షరలక్ష లక్షయం ఓయ్! నీకో పంతులూ"-అనేవాణ్ణి నేను.

అందుకే వాడు అమందానంద మందేవాడు పాపం! అల్ప సంతోషి!!

అక్షరం బీరుపోకుండ ప్రత్యక్ష మాతోందాలేదా? ఇప్పుడిది, చెప్పండి!

అనుభవించేవాళ్ళే అక్కర్లేదిందుకు. జగద్విదితం!

ఉదాహరణలోకొన్ని- ఉదహరిసా-

మా డాక్టర్ సాహెబ్ ఒకాయనున్నాడు. L. F. Dispensary (లోకల్ ఫండ్ కాదుకాదు లోకులఫండ్)-Madical officer. L. I M ఇదాయన Disignation ఆయనెక్కడికి Transfer చేసినా అక్కడేదో ఒకపార్టీకి పట్టాభిషిక్తుడౌతాడు, అరనిముసం!

అదే అధ్యక్షులవారి పక్షం ఐతే సరేసరి. లేకుంటే? ఏముంది? వెంటనే 'Within twenty four hours Transfer.?'

"ఎందుకయ్యా! నీకీ గొడవెందుకు? నీపనేదో నీవు జూసుకోక!" అంటే "అదేమి ఆధిక్యతోయ్! ఏదో హడావుడీ కొంచెం!" అంటాడు.

ఆయనిన్నింత వరకు Districtలో ఉన్న అన్ని Dispen ceriesకూ-ఫిరమాయించారు, (ఏ ఒక్కటో రెండో మినహా!) ఇంతేగా-ఈ (Presidents) అధికారులు, కాదు-అనధికారులు చేయగలచేత! ఇంతకుమించి??

ఈ భాగ్యానికే?-(అల్పసిరికే అదిరిపాటా?) ఇంతహడావుడా? మిడిసిపాటా??

పాప మా డాక్టర్కైన ప్రతి ఒకచోటా పార్టీల్ బయల్దేరదీసి, ప్రెసిడెంట్స్ పైకయ్యానికి కాలుదువ్వాలనే సంకల్పం లేనే లేదు! అసలలాంటి వాడు కాడున్నూ=

"ఏదో ఒక ఊళ్ళో ఉన్నప్పుడు, ఏనలుగురైదుగురితోనైనా-కలసిమెలసి చరించకుండా ఏమిటి అఘోరించడం??" అతడు స్వతస్సిద్ధంగా చాలచాల కలుపుగోలుతనంగలాడు! మంచివాడు!

మంచివాడంటే, అంతా యింతా మంచివాడుగాడు! సుమండీ!

మొన్నీమధ్యే Transfer Petition ఒకటి నానాగడబిడా జేసింది మానవుణి ఒక్కంత! ఇందుక్కారకుడు (మూలకందం) మా డాక్టర్ జీ! దగ్గరేఉండే కాంపౌండర్గాడొకడు, "తిన్నయింటి వాసాల్లెక్క- వేయడమేగా తెల్సి!" వాణ్ణి! Retrenchmentలో-యింటికి పంపారు. పంపితే-వాడిక చేసేది మరేదిలేక, "కాంపౌండర్ కాస్తా డాక్టర్" అయ్యాడక్కడే-కాదూమరి అడిగేవాళ్ళే లేనప్పుడు?

ఇంకేం-"యాచకో॰యాచక॰శత్రు॰"-

కాంపౌండర్ డాక్టర్ ఐనా, స్వగ్రామవాదం చేత, స్వకులాభిమాను లుంటంచేత పొట్టగడుస్తుండేది కాస్తోకూస్తో వెనకబడ్తూ ఉండేది కూడా-కాని, ఏమైతే ఏముంది-? ఎంత చెడ్డాడాక్టర్ డాక్టరే- కాంపౌండర్ కాంపౌండరే!!-

ఎక్కడికెక్కడ??-

అందుట్లో మా డాక్టర్ సాహెబ్ సామాన్యుడుగాడు. కాబట్టే, కాంపౌండరుగారికి కంటక ప్రాయమైందా పోటీ-

అతికారణంగా మా హజరత్‌ను అక్కడప్పగింతల్ చెప్పిం చాలని, చోరివవున్నచోటల్లా చొచ్చి, మాటవినే మహామహుణ్ణల్లా కూర్చుకొని, అయ్యర్ధాయుష్షు ప్రెసిడెంట్ పదవీ ప్రతాపుణ్ణి, అల్పసిరికే అదిరదిరిపడ్డ అధ్యక్షు, సమక్షానికి జేరి-

"అవధరింపుము దేవా! అస్మదాదుల అవస్థ!! అన్నన్నా! కులంవాడికి కుడువకూడు లభింపనీకుండా తన్నుక పోతున్నా డొండొకండు' మా కాదరణం బీవెగా?" అని, అఘోరించిన, ఆతండంత ప్రపుణ్యాత్ముండై, దానితోనే అనుకొన్నంతగా తమకు త్రవ్వి తలకెత్తు నట్లగపడకుంటగంట తమ పితూరీ బలపరుప, అది మొదలుగానికొఊర మా డాక్టర్ జీ, అధిక కొలంబున్న 'కుల స్త్రీలగు కులస్త్రీలు సహితం కులటలగుట కొధారంబగు' నని-

(ఇదేటిమాటో? ఎట్లో?)-

అగణిత లీలరాల్కరగు నట్టుల చెట్లు చిగుర్చునట్టులర్

మృగ ఖగ పన్నగాదు లెలమిఞారహించెడి చొప్పున (ఇంత పటు కిది పరాయిసొత్తు.) చెప్పుకొన్నరా

మగసిరిలేని మూర్ఖులవ । మాన మటంచనియేని యెంచకా
మగసిరిలేని మూర్ఖులకు । మానముతోటి పనేమిటిద్ధర?

ఇంతావస్థాపడి, యిదంతా జేసినా చేయాలన్న అపకారం చేయనే లేకపోయారు (చేయించనే లేకపోయారు)

అసలు.

మానావ మానములున్న వారవరేని తమతమ మానినులకో మగవానివల్ల మాన భంగంబగునని తామందుకు దగ్గ ప్రతీకార మొన రపలేక సిగ్గువోనాడుక అది, అధికారులకు ఎలుక సేనుక వారి కరుణాకటాక్ష వీక్షణములకునై కేల్మోగుడ్తురే?- తమ అగౌరవంత మకు తామే త్రవ్వి తలకెత్తుకొందురే?

ఈ వర్తమాన కాలంలో ఉపకారికి ఉపకారము విపరీతము గాదు సేయ? అని, అనుకొన్నా- పాపం! పరాధీనాధికారి ఐన (మెంబర్ల చేతుల్లోని కీలుబొమ్మైన తోలుబొమ్మ) ప్రెసిడెంట్ పదవీ ప్రతాపు డేంజేయాలనుకొంటేమటుకు ఏంజేస్తాడు?

సుబ్బయ్య మెంబరో అబ్బిని రికమెండ్ చేస్తే, సుబ్బయ్యని త్రోసి పుచ్చడమెలా? ఇంపాసబుల్. అప్సర్డ్! అది.

నోరు మూసుకొని పని కల్పించి ఐనా చేర్పించడం ఇనివిటబుల్ !!

సాధ్యమైనంతవఱకు, అదివఱకు పనిచేస్తున్న వాళ్లను సెలవు పెట్టించి. ఆస్థానే ప్రవేశపెట్ట ప్రయత్నిస్తారండి! అదేదీ కాదను కొన్నప్పుడు.

అతడినే సూరయ్య (మరో మెంబరు) వచ్చి ,,డిస్‌మిస్" చేయాల్సిందంటే, ,తథాస్తం" టమే! (Yes! of course!! అంటమే) తంటావస్తుం దనుకొంటే, తటస్థంగా ఉంటం! లేకుంటే అదర్ గో.!

అలాగే ఐంది, కాంపౌండర్‌కు రికమెండ్ చేసిన మహామహుల మాట పాటించాలి పాటిగానైన- అదేవిధంగా మా డాక్టర్‌జీని "సైడ్" చేసే మెంబర్లకు ఎక్స్‌ప్లెనేషన్ చెప్పుకోవాలె ఏది జేయ డానికైనా-

గొప్ప చిక్కే- "ముందుగొయ్యా- వెనుకనుయ్యా- అయ్య కేందోచిందిగా దిక!" కుడితిలో బడ్డ ఎలుకయ్యాడు.

వాళ్ళవతల, "ట్రాన్స్‌ఫర్ చేయ" మనీ-

"...చేశావా?" అని వీళ్లివతలా-

వాళ్ళు:-"చెయ్యనీ! చెయ్యక పోనీండిరా! ఈతభా!.....

వీళ్ళు:-"డాక్టర్! ఏడ్చాడ్ లే-వీడేంజేస్తాడ్ రావయా? మహ ఉంటే ఓరోజు. చెప్పినట్టువిని మాట దక్కించుకొన్నాడా సరేసరి! లేదో? వీడికి "కేర్" చేసేదేమిటి? ఐపాయ్! వెధవ!పుణ్యకాలం కాస్తాపూర్తైపాయ్! ఇవ్వేళొక్కరోజు మహా!!- ఈపదవికి తిలోదకాలు వదులుకొన్నాక? తీసేసెన తహసీల్దారుకు ఎంతగౌరవమో-విలువో- ఈఘనుడికీ అంతే? కాకుంటే,

,,ప్రెసిడెంటు పదవికోసం,..........." అంటూ, ఎడ్వైంచర్! ప్రతి ఒక్కచోటా ఏకరవు పెట్టుకొంటుంటం ఉపరి! అంతేగా? ఆదరించే వాళ్ళమాట అట్టా అట్టేపెట్టె? అరయబోయేవాళ్ళైనా ఉంటారంటావా?- పిచ్చి బాంబడారా! దీనికే, యింత రాద్ధాంతం సిద్ధాంతం జేస్తావెందుకు! ఏంజేస్తాడో చూస్తాంగా?"

ఇదీ విధంబాబూ?

ఈ డిస్క్రైబ్లన్నీ ఉన్నాయి చూశారూ? యివి, మీకుమటుకు తెలియవు? ఉబుసుపోక చర్విత చరణంగా చెప్పడమే గాక.

ఆప లెవరెఱుంగందీ జగద్విదిత యశో విశాలుర విచిత్ర చరిత్రలు?-

ప్రెసిడెంటుగారికి ఎటుసేయడానికి— ఏంజేయడానికి — తోచక—ఏదేంజేసినా ఏడుపేననుకొని మూసుకొన్నాడా పూట కది.

మఱో పూట కొతడు మారిపోనే పోయాడు. పోతూ పోతూ, "ఆరిపోయే దీపంలా" ఎగురెగిరాడు.

మా డాక్టర్‌కీవిషయంలో పీల్లాకపోయినా— ఇతరేతరుల కింకొందరికి అక్కడక్కడికి 'Transfer orders' వేశాడు! వేశాడయ్యా.

అవి లక్ష్యం జేసిందెవరు?

ఎంజనీర్ ఆఫీస్ గుమస్తాను, అయ్యాఫీసర్ 'చార్జి హ్యాండోవర్' చేయ వద్దన్నాడు ట్రాన్స్ఫర్ చేయించి.

తక్కంగలారూ అదే ఫక్కీ—

పొయ్యేవాడు నలుగురికి మంచిగాబోక, ఎందుకీ యప్రతిష్ఠ కొన్తెచ్చుకోవడం?

ఇక "స్వానుభవముమీద చెప్పుచున్నాను వినుడి!!"

మా 'Class mate' ఒకడు 'Vice Chirman'

అసలది నాకు తెలియనే తెలియదు.

పురుష లక్షణం ఐన ఉద్యోగం లేకుండా ఉన్ననన్నూసి, Friend ఇంకొకడు Vice Chairman విషయం జెప్పి, "పోయి అడుగ"మన్నాడు.

అప్పట్లో ఆతడదృష్టం బాగుండి Chairman గా కూడా ఉన్నాడు. అదో మూన్నాళ్ళముచ్చట! "నా—"మూన్నాళ్ళ ముచ్చటకె మురిసే వు త్రుళ్ళేవు. ముందు గతి గాన వేచి చిలుకా!!..." (మనసా!) అనుకొంటాడా?

అంత విచక్షణా దక్షుడైతే యింకేం?

నాకీ "లోకల్ బోర్డ్స్" అంటేనే వళ్లుమంట! అట్లాంటప్పుడిక, అందుద్యోగం ఐనా, మావాడి పోరుపడలేక ఊరకుండలేక పోయాను, "ఇంటర్వ్యూకు."

వాడూ వెంటనే వచ్చాడు, "రా"నంటేనే పోననే—

అక్కడికిపోయి "ఎంక్వైరీ" చేస్తే "చైర్మన్" వారాఫీసులో ఉన్నారని తెలియవచ్చింది Peon ద్వారా.

Chairman గారూ నేనూ బైబైతే, ఏరా!" అనీ—ఫ్రెండ్సుతో ఉంటే, "ఏమోయ్!" అనీ- అనుకొంటూండే వాళ్ళం చదువుకొనే నాళ్ళలో—ఇప్పుడీ గౌరవోద్యోగం వచ్చిం తర్వాత, ఒకటిరెండు చోట్లెక్కడో కన్పడి "ఏమండీ!" అని సంబోధించడం ఆరభింరభించాడు. తిరుగ, "ఏమండీ!" అని పిల్పించుకొనేందుకేగా? "మంచిది!"— గౌరవంగా పిల్పించుకొని గౌరవంగా పిల్వడం—" తప్పా??—కాదు కాని, ఇంకొకప్పుడెప్పుడో ఒకచో గన్పడి, "ఏరా!" అనే అన్నాడు: ఒకణ్ణే ఉంటేను.

ఏమైతేం?—ఇపుడిదంతా ఎందుకు?

అది ఆఫీసు—వాడు ఆఫీసరు.

నేనో. 'ఉద్యోగార్థిని.'

"ఏవిధంగా పోవడం? ఏమడగడం??—"అనే డైలమా! (dilemma.)

చూశాడు:—"పోరా! లోపలికిపో!! భయం పడ్తావేం అలా,

శోభనపు గదిలోకి పోయే శోభనాంగిలా—!

వెనక్కు ముందుకు పోతావూ! అని నెట్టడం—నాకా డైలమో—వరండాలో ఒకటి రెండుసార్లటూయిటూ తిరిగాను.

చూస్తే పిలుస్తాడు గాని, Chairman గారు officier హోదాలో. సంతకాలు చేస్తున్నాడేవేవో—చూడనే లేదు నన్ను! చూస్తే—వచ్చిన పని విని సానుకూలం గావించినా గావించక పోయినా—పిల్చి గౌరవం పెట్టి మంచిగా మాట్లాడుతాడు తప్పక! ఆ ధైర్యం ఉంది! స్నేహితుడు; (చెడి చెల్లెలింటికిగా పోరాంది.)

బంధువైతే అదీ ఉండదు కొదన్న—

అలా ఓ అరగంట గడిపానక్కడే!!

వచ్చేవాళ్లూ—పోయేవాళ్లు!

వాడి కసల్ నే కనపడ్డట్టే లేదు నేనెంతసేపున్నా—

ఈ అవస్థంతాజూసి నావాడే దారిదీశాడు ముందు.

నేనెందు కనుమానించానంటే,కన్పడంగానే "ఏమనాలెనా" అనే ఏమండీ!" అంటం, అలవాటు లేదప్పుడూ—

"ఏరా!" అంటాన్కి వల్ల గాదిప్పుడు.

"ఏమిటి చేయడం యిక?"

అలా లోపలికి అడుగువేసిన మమ్మొభయుల్ని చూశాడు తలెత్తి—వెంటనే సుస్వాగత పూర్వకంగా, "రండీ!" అన్నాడు.

అప్పటికీ నా సందేహం దీరింది గాదు. ఎందువల్లంటే—"రండీ" అనేది గౌరవ వాచక సంబోధనే—ఐనా, ఇప్పుడది బహువచనార్థకంగా ఉంది "ఏమండీ!" అంటానికింత గొడవేంటి? ఏమంటే ఏం పోతుంది." అనుకొంటారేమో—అదిగాదిక్కడ వచ్చిన చిక్కు!

మున్నెన్నడూ అనని, "ఏమండీ!" అనిప్పుడంటే,

"ఓరి! వీడి దుంపతెగ! ఉద్యోగం కోసరం వచ్చేసరికీ వినయ విధేయత లెక్కడినుండి వచ్చినోయ్!!" అనుకోడూ అనవసరంగా—

కుర్చీ చూపెట్టాడు కూర్చోమని.

"...ఏమండీ!" (మళ్ళా...)

"..............."

"విశేషాలేమిటి?"

అక్కడప్పుడు చెప్పడం ఎలా? ఎందరెందరో ఉన్నారు అందువల్ల, పనివడి వచ్చినా "ఊరకే వచ్చినట్లు తలూపి,

ఏమనీ సంబోధింపకుండా—

"తరువాత కలుసుకొంటా..."అన్నాను.

"ఆరింటిగ్గానిరానే—"

"..............."

"చాల సేపటినుండి ఉన్నట్లున్నారు..."

"ఔను! ఉన్నా—ఇంటికే వస్తాం..."

"అలాగే...!"

వచ్చేటపుడు మావాడెక్కడోగులాబీపూలు రెండు పట్టుకొనివచ్చిచ్చాడు.

ఇది మాకెప్పుడూ ఉన్న అలవాట్ లెండి!

వాడికేయిస్తూ ఉండేవాణ్ణి తెచ్చినపుడల్లా,

ఇప్పుడి స్తే??—

లంచ మౌతుందేమో!—

"ఏమన్నా గానీ—చూశాడు, ఇవ్వకుండుట మేంటి?" అని అందిచ్చాను. మామూలు కొబట్టి. (క్రొత్తకాదు కొబట్టి.)

అందుకొ తడన్యథా భావించినట్లూ లేదు.

అక్కడినుండి బయల్దేరి, ఊళ్లో కొంతవడి అక్కడక్కడా షికార్లు చేస్తూ చల్లగా చైర్‌మన్ చెప్పిన "సైంకు" వాడి "లాడ్జ్"కి చేరి వైట్ చెస్తున్నాం—

అక్కడప్పటికె మా బోంట్ల ధిక సంఖ్యాకులింకెందరో నిరీక్షిస్తున్నారనుక్షణం దిక్కులు చూస్తూ—

చైర్‌మన్‌గారి స్వగృహాని కెదురుగా రోడ్డు- ఇవలి ప్రక్క ఉన్నదో జీర్ణపర్ణకుటీరం Servant ఒకడున్నాడక్కడ. ఎవరేనా వస్తే జవాబిచ్చే నిమిత్తం అనుకొంటా—ఆ కుటీరం ముందే- ఉందో మురుగుకాల్వ! అబ్బా! కాసేపక్కడుంటే చాల్! కలరా.

అదిగని—"ఇదేమిటిరా వీడు! ఇట్లుంచాడిక్కడ! మన వాళ్లంతా.

"చిన్ని నా పొట్టకు శ్రీరామ రక్ష!" అని, ఇతరేతరుల పక్షంలో యిట్లాంటివన్నీ పరీక్షింపకున్నా తమవన్ని జాగ్రత్త పడ్తారే?—చైర్‌మన్ ఐ ఉండికూడ ఇదేమిటి? ఇంటిముందున్న మురుగ్గుంట మూయించుకోన్నాడు గాడు??—స్వార్థ త్యాగిపో!!! అనుకొన్నాను. అదే మావాడికి చూపెట్టి వాడితో అన్నాను.

వాడో:—ఇదంతా "షో!" అన్నట్లు, (దానికెదురుగా ఉన్నదన్నానే మా Chairman స్వంత భవంతి—) ఆయెదురుగాఉన్న ఇల్లొకటి చూపెట్టాడది చూపుడు వ్రేల్తో—

అదో—Under constructionలో ఉంది with Big plans in modern style. నవ్వుకొన్నా మిందుకిద్దరం—

అంత కొంత వడికి ఆతడ్తూ వచ్చాడు.

లేచి, Wish చేసి కూర్చున్నాం తిరుగ.

వచ్చినపనేమిటో చెప్పేందుకప్పుడూ అడ్డంకె! ఎవరెవరో ఉన్నారు మా పాలిటి శనిగ్రహాలు!!

ఏం జేస్తాం? వాళ్ళవాళ్ళ చిత్రచారిత్రా లేమిటో చెప్పతూంటే వింటున్నాం చెవులు నిక్కించుకొని.

ఏముంటాయ్ విశేషాలు?

ఎలిమెంటరీస్కూల్ టీచర్స్, తలదొక విన్నపం విన్నవించుకోవడానికి ఆరంభించారు వినయ విధేయతలుట్టి వడ.

అందో ముఖ్యమైంది!

"ఓ కృత్తికానక్షత్రం"లాంటి (పిల్లలకోడి) ఒక పెద్ద కుటుంబీకుడి సమాచారం.

వాణ్ణి తలవని తలంపుగా—నిష్కారణంగా ఎక్కణ్ణించెక్కడికో ఏక్‌దఫా ట్రాన్స్‌ఫర్ జేశారొక్క దెబ్బలో—

"దేవుడా!" అంటూ పిల్లత్తలులో—గొడ్డుగోదాతో—సరుకు సరంజాతో—ఇంటిల్లిపాదీ బాస్టా" ఎత్తారక్కడికి.

(మార్చినచోటికి దండెత్తి పోయారు.) ఇల్లూ వాకిలీ, దొడ్డీ దోవా—ఏర్పాటు చేసుకొన్నారు.

చేరి రెన్నాళ్లైందో లేదో—ఎవర్ని అక్కడ Appoint చేయవలసి వచ్చిందో ఏమో-మళ్ళా Immediate Transfer

చచ్చె! ఆ నెల జీతంతో కదుల్చుక వచ్చాడక్కణ్ణుంచి—ఇక్కడిది అప్పుడే—ముందువచ్చే జీతానికి బరాబర్—ఎవడికి దయ! కష్టనష్టాల్ గుర్తించేదెవరు?

పాపమా! వృద్ధుడి సమాచారం వినేసరికి మాకమిత కష్టం వేసింది! మాకేంటి! ఎవరికి వేయదు దయార్ద్రహృదయులకు??—

"సరే—అంతా, విన్నాంగాని అందుకు మావాడేం సమాధాన మిస్తాడో విందామని షేముభయులం వీనుల్లు నిక్కించుకొన్నాం—

వృథా ఆయాసం!

ఓరి వీళ్ళదుంప తెగ, దయా దాక్షిణ్యాలుంటేగా? మాట్లాడితే, కదిపితే మెదిపితే—, పదవులు, బిరుదులు, ప్రైజులు—ఈ కలరిం తల్లప్పు—ఏదలా పోయినా సరే—ఏదేమైనా సరే- ఎవడికి పట్టింది?

న్యాయా న్యాయాల్తో- మంచి చెడ్డల్తో- పని ఉంటేగా?!- ఏం సమాధానమిచ్చాడో విన్నారా?

"...సరేనయ్యా! నన్నిప్పుడేం జేయమంటావ్?

"అప్పుడేవచ్చి "అబ్జెక్షన్" చెప్పకోలేక పోయావా?"

"అయ్యా! నిన్న గాక మొన్న...చార్జీ పుచ్చుకొన్నది- ఇంతలోనే.........!

"వానరాకడా-ప్రాణిపోకడా?" ఐనా తెలుస్తాయిగాని లోకల్ బోర్డ్సు Transfers తెలియవే?-

ఎప్పుడెక్కడినుంచి ఎక్కడెక్కడి కెవడి కెవడికి Transfer అయ్యేది.

వస్తిని నిన్న- నిన్నా- ఇవ్వాళా, బడికిపోతిని,- ఇంతలోనే తిరుగ ట్రాన్స్ఫర్- ఈఖర్చులికి చాలితే చాల్ జీతం!

"సాహెబ్ సంపాదన బూబుకుట్టు పోగులకు సరి!'

"పోవయ్యా! పోపో!! ఇప్పుడేం లాభం లేదిక! అదే శరణ్యం- ఆ Order అలా Carryout కావాల్సిందే-"

"ఎబ్బే! వీరిప్పుడది ఉపసంహరిస్తారని ఉద్దేశ్యపడి కాదండీ! (అంతటి దయామయులాయమ్మ దాదులు? అని మనస్సులో-) అసల్ సంగతి సందర్భాలు చెప్పి పోదామని...!!

సెలవు!

ఇదేవిధం, తక్కినవాళ్ళూ, వాళ్ళవాళ్ళ గొడవు లొక్కటొక్కటై చెప్పకపోయారు.

అప్పటికి కాబోలవకాశం జిక్కింది మాకు!

అప్పుడే, పతంగుడస్తంతుడయ్యాడు. మావాడు, నిత్య కృత్యాల కవసరంపడ్తున్నాడు. అందుచే చావు కబురు చల్లగా చెప్పినట్లు,

"ఉద్యోగంకోసరం" వచ్చా- అని నాపనీ, ఎవ్వరూ ఏమను కొనేవాళ్ళు లేకుండాచూసి చెప్పాను, చనువుగా-

"ఏం ఉద్యోగం ఓయ్! నా దసలు మూన్నాళ్ళ ముచ్చట!" (మనసులో తథాస్తు) "అయ్యోపాపం! అదేంటోయ్?"

ఇదే—హరి!! ఓం!' అని చేర్మన్ మొట్టమొదటుగా నాకీ పవర్సు డెలిగేట్ (Powers Delegate) చేసిపోవడం! ఇదే మొదలు-? ఎవరైనా, ఎందులోకైనా తీసుకుంటే, వచ్చాక ఆతడసమ్మతిం గొంటే- అసహ్యంగా ఉండదూ? మొన్న కొకణ్ణి యిలాగే Appoint చేస్తే, చేర్మన్ వచ్చి వాణ్ణి కారణాంతరాలవల్ల Check-owt చేయాలన్నాడు......"

"........." "ఓరి! అసమర్థుడా!!" అంతరంగంలో.

"చేశావాంటే, Resign చేస్తా" నని పట్టుబడ్తే ఈ ఒక్కటేగా చేశానని అంటే గత్యంతరం లేక గప్‌చిప్‌గా ఊరు కొన్నాడెలాగో-

కాబట్టి, అబ్బాయ్! ఏం లాభం లేదెందుకూ?

వాళ్ల కులంవాళ్ళైతే గైతే- అంతంత మాత్రం! అందుట్లో నీవు బ్రాహ్మిన్‌వి

అందువల్ల-నీవూ అజ్ఞానివి కావుకాబట్టి బాగా ఆలోచించి, అప్లైసేయకు-అథవా ఒకవేళ త్వరపడి చేసివుంటే, With Draw చేసుకో-"

'నీవనివస్తే...ఇదిటరా చెప్పేది!...''

"నేనేం జేయను, చెప్పనీవే! చూస్తవిగా ఇప్పుడే... అసలీ చైర్మన్‌కూ నాకూ "పచ్చిగడ్డివేస్తే భగ్గుమంటుంది"-విధిలేక Resign చేయలేక ఏదో ఉన్నా ఓ Partyలో-"

"పాపం!

నిన్ననవసరంగా నొచ్చుకోజేశాను. చూశావ్!

నేనేం యంబ్రహ్మనుగాను, మత్రోచోట, (నాగొప్ప దనాన్ని గ్రహించినచోట) చూసుకొంటూలే-ఏదో మనవాడివిగదా అని, Better qulifications ఉన్నాయిగదాని వచ్చాను.

ఒరే, అన్నా! "ఏం జేయలేక పోయానే!" అని అనుకోకు! అనవసరంగా-నీ అసమర్థత బయల్పడజేశానే! అందుకే సెంతైనా కుంతవ్యుణ్ణి క్షమించు!!

"ద్రుపద ద్రోణుల్లా మటుకుగాకుండా," కొంత శ్రేష్ఠుడివి నీవు-

సెలవు-పోయివస్తానుగాని, అందాకా సాగనంపి పోన్నాపో-

చాలా గొడవ వ్రాశానన కొంటా?

ఏంటోలేండి! ఇలాంటివి, ప్రత్యేకవ్యక్తుల శక్తి సామర్థ్యాల్తో సంస్కరింప బడేవిగావు. పదుగురూ పట్టుమని నడుంగట్టుకోవాలె! చక్కబడాలె!!

ఏదో చూడండి, యిందు కిప్పుడైనా మందుంటే-ఇక ముందుమాత్రం ఇలాంటివే రాకుండ కాచుకోండి!-

ఏవేవో ఎలెక్షన్సు వస్తూంటాయ్యెప్పుడూ-జాగ్రత్తగా తెలుసుకొని ఓట్ చేయండి. అంతేగాని సెలవు దరఖాస్తు వస్తే దానిమీద No Grant అని రిమార్క్ వ్రాసేడబ్బాకేసుల సుబ్బారాయళ్ళని ఎన్నుకోకండి!

ఇది యదార్థంగా నిన్నగాకమొన్నే ఓVice-Prisadent గారు జరిపారు. కొంత భాగమందు కడుపు కోతకొద్దీ ఝూఠ్-ఓం, శాంతిః! శాంతిః!!

జేసినా. అధికభాగం

యదార్థం-

రాజహంసలు మీకేదెలుసు!!